బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలో..



రామంతాపూర్‌లో జరిగిన సంతాప సభలో రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పలు పార్టీల నాయకులు

హెచ్‌బీకాలనీ ఫస్ట్‌ఫేజ్ మైదానంలో జరిగిన సంతాపసభలో ..

- నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాపసభలు
- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, అభిమానులు

రామంతాపూర్,మే17: మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారు రాజిరెడ్డి బాటలో నడుస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి కోల్పోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీనగర్‌లో వివిధ పార్టీల నాయకులు,కులసంఘాల నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మా జీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నాగేశ్వరరావు, సర్వబాబు యాదవ్ శ్రీకాంత్ గౌడ్,నరసింహ, శంకర్, సంపత్ రావు, రవికుమార్ ,మురళి గౌడ్, మల్లయ్య, శ్రీనివాస్ యాదవ్ ,విజయ, వెంకటరెడ్డి, వినోద్ ముదిరాజ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారం లోని ఏఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉప్పల్ తొలి శాసనసభ్యు లు కీర్తిశేషులు బండారి రాజిరెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ హాజరైనారు. నిజాయితీకి నిలువుటద్దం బండారి రాజిరెడ్డి అంటూ రాజి రెడ్డి గారిని గుర్తు చేసుకుంటూ వారిని స్మరించటం జరిగింది. ఈ సందర్భంగా సాయి జెన్‌శేఖర్ మాట్లాడుతూ రాజకీయంగా నాకు ఓనమాలు నేర్పింది బండారి రాజిరెడ్డి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాప్రా, మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఫస్ట్‌ఫేజ్ మైదానంలో, ఎల్లారెడ్డిగూడలో జరిగిన మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులతో కలిసి రాజిరెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.హెచ్‌బీకాలనీ ఫస్ట్‌ఫేజ్‌లో స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు, కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కాప్రాడివిజన్ ఎల్లారెడ్డిగూడ మల్లారెడ్డిగార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకుడు బైరినవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో సంతాప సభకు వివిధపార్టీల నాయకులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

మేడ్చల్, మే 17 : మేడ్చల్ మున్సిపాలిటీ కిష్టాపూర్, మేడ్చల్, రాజబొల్లారం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లైన్ వేసే పనులు నిర్వహిస్తున్న కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. వెల్‌సెట్, టైం టెక్నో, సుమా బిస్కట్, గోసాయగూడ, కిష్టాపూర్, ఐడీఏ హనుమాన్, సీమర్, ఐడీఏ మేడ్చల్, కండ్లకోయ, చెక్‌పోస్ట్, వాటర్ గ్రిడ్ ప్రాంతాలకు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, రాజబొల్లారం, రాజబొల్లారం తండా, హర్షత్ పౌల్ట్రీ వెంకటేశ్వరగుట్ట ప్రాంతాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



ఘట్‌కేసర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠాపన

పాల్గొని పూజలు చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

ఘట్ కేసర్ లో నాభిశీల(బొడ్రాయి) ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్, మే 17: ఘట్‌కేసర్ పట్టణంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మాజీ మంత్రి,చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

పోచారం: పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ గ్రామంలో పెద్దమ్మ తల్లి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అన్నదానం చేశారు. మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ధనలక్ష్మి కాశయ్య, నాయకులు జగన్‌మోహన్ రెడ్డి,ఆలయ కమిటీ ప్రతినిధి ద్మారావు భక్తులు పాల్గొన్నారు.

'అధిక రక్తపోటు ఆరోగ్యానికి చేటు'

'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే' ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న మేడ్చల్ జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఉమాగౌరి

కాప్రా, మే 17: 'అధిక రక్తపోటు ఆరోగ్యానికి చేటు' అని, రక్తపోటు, మధుమేహాల(డయాబెటిస్)ను నిర్లక్ష్యం చేస్తే గుండెకు సంబంధించిన జబ్బు లు, పక్షవాతం తదితర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ(డీఎంఅండ్‌హెచ్‌ఓ) డాక్టర్ సి.ఉమాగౌరి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో పీహెచ్‌సీ ఆవరణలో నిర్వహించిన 'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే' అవగాహన సదస్సుకు డీఎంఅండ్‌హెచ్‌ఓ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ క్రమం తప్పకుండా వాకింగ్, వ్యాయామం, మెడిటేషన్ చేయడం వల్ల రక్తపోటును కంట్రోల్ చేయవచ్చని అన్నారు.

అనంతరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వరల్డ్ హైపర్‌టెన్షన్ డే'ర్యాలీకి డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.ఉమాగౌరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమాదేవి, డా.సుప్రియ, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారులు డా.మల్లీశ్వరి, ఇతర ప్రోగ్రామ్ అధికారులు డా.గీత, డా.శ్రీదేవి, డా.కౌశిక్, డా.వినోద్, పీహెచ్‌సీ పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు మితంగా వాడాలి

మేడ్చల్‌రూరల్,మే 17: మండలంలోని రాజబొల్లారం, నూతనకల్, కాజిగూడ, అత్వెల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రసాయనక ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వసంత, పరుశురాం, పుష్పవల్లి సంతోషి, స్వర్ణలత, వరప్రసాద్, సౌమ్య, ఏవో అర్చన, ఏఈవోలుసుమిత, తేజస్విని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 1054 దరఖాస్తులు

కీసర, మే 17: భూభారతి చట్టం కింద మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం ప్రజల నుంచి 1054 దరఖాస్తులను వచ్చినట్లు ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు దమ్మాయిగూడ, నాగారం మున్సిపాల్టీ పరిధిలోని కీసర మండలంలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించామన్నారు.కీసర గ్రామం నుంచి అత్యధికంగా 243 దరఖాస్తులు రాగా, చీర్యాల్ నుంచి 107, కీసర దాయర నుంచి 97, యాద్గార్‌పల్లి ఈస్టు నుంచి 96, యాద్గార్‌పల్లి వెస్ట్ నుంచి 85, భోగారం నుంచి 87, రాంపల్లి నుంచి 89,కుందన్‌పల్లి నుంచి 40, నాగారం నుంచి 37, తిమ్మాయిపల్లి నుంచి 34, గోధుమకుంట నుంచి 35, ధర్మారం నుంచి 47, నర్సంపల్లి నుంచి 33, హరిదాస్‌పల్లి నుంచి 19, అహ్మద్‌గూడ నుంచి 5 దరఖాస్తుల చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తును భూభారతి పోర్టర్‌లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, నోటీసులు జారీ చేసిన అనంతరం వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల చివరికల్లా దరఖాస్తులకు పరిష్కారం చేపడుతామన్నారు.

నిధులు మంజూరు

రామంతాపూర్ ,మే 17: రామంతాపూర్ డివిజన్‌లోని ఆనందనగర్‌లో రజకసేవా సంఘం ధోబిఘాట్ దగ్గర ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి రూ.32 లక్షలు మంజూరు చేయించామని డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తెలిపారు. శనివారం ఆ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రజక సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, రజక సంఘం అధ్యక్షులు దానయ్య, పవన్, జిత్తు, శంభు లింగం, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు క్రికెట్ కిట్లు పంపిణీ

రామంతాపూర్, మే 17: రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు వేసవి సెలవుల్లో పిల్లలకు ఆనందంగా గడిపేందుకు సమ్మర్ క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

మేడ్చల్,మే17: బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ ప్రచార కార్యదర్శి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాండు గుప్త, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ తదితరులు శనివారం ఆయనను కలిసి, పరామర్శించారు.

సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా

మేడ్చల్, మే 17 : మే20న జరగాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా పడిందని సీఐటీయూ మేడ్చల్ మండల కన్వీనర్ ఎంపీ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని న్యూఢిల్లీలో గురువారం జరిగిన కేంద్ర కార్మిక సంఘాల నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

మేడ్చల్, మే 17 : ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు . శనివారం వినాయక్ నగర్ కాలనీలో సీపీఐ నేత నారెడ్డి గౌతమ్ రెడ్డి కార్యాలయంలో మండల నాల్గో మహాసభ నారెడ్డి శశిధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ఉప్పల్ మండలంలోని ఈసీఐఎల్ పార్టీ కార్యాలయం దగ్గరలోని బంజారా ఫంక్షన్ హాల్ లో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని, 400 మంది ప్రతినిధులు హాజరయ్యే సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ సత్యం, కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోసు హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టులో 19 నుంచి 22వరకు కుత్బుల్లాపూర్‌లో జరుగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగయ్య, నాయకులు రమేష్ , వెంకటాచారి, అశోక్ , రాజయ్య, ఆంజనేయులు, పూర్ణచంద్ర, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

జవహర్‌నగర్: మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... యాప్రాల్‌లోని ఎంప్లాయీస్ కాలనీలో ముత్యాల నరేష్, భార్య రజితతో కలిసి నివసిస్తున్నాడు. ఇటీవల భార్యభర్తల మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 16న ఇంట్లో ఎవరికి చెప్పకుండా రజిత(22) బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో రజిత ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, మే 17: పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ కాలనీలో ఏర్పాటు చేస్తున్న పార్కు నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్కులో వాకింగ్ ట్రాక్, పిల్లల ఆటస్థలం, ఓపెన్ జిమ్, ల్యాండ్ స్కేప్ గార్డెన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ ఈ శ్రీకాంత్, డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, సాజిద్, కాలనీవాసులు బాలసుబ్రమణ్యం, రాజశేఖర, రాఘవరెడ్డి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పేరిణి నృత్యం

రామంతాపూర్ ,మే 17:ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం శ్రీ చంద్ర కళా నిలయం పేరిణి ,ఆంధ్ర నాట్యం గురువు సంతోష్ పెరుమాండ్ల శిష్య బృందం నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. పుష్పాంజలి, దేవి కైవారం, నారాయణతే నమో, నమో, మూషిక వాహన, ఇదిగో భద్రాద్రి, తిల్లాన, మహా గణపతిమ్, కొండలలో నెలకొన్న, సంధ్య తాండవం, ముద్దుగారే యశోద, సాహిత్య పల్లవి, దశావతారములు అంశాలను కృతిక రెడ్డి, మనోజ్ఞ, వైష్ణవి, అక్షర, ప్రవస్తి, సంజన, హరిణి, మధుప్రియ, రశ్మిత, దీక్షిత్ , అమృతవల్లి, నందిత, భువన, గ్రీష్మ శ్రీ, అమూల్య, సుహాని కీర్తనలు ప్రదర్శించి మెప్పించారు.

బిల్ కలెక్టర్‌కు రిమాండ్

ఘట్‌కేసర్: నకిలీ గృహ నిర్మాణ అనుమతులు, వివిధ పన్నుల రూపంలో వచ్చిన డబ్బులు కాజేసిన ఎదులాబాద్ బిల్ కలెక్టర్ గాలిపల్లి రజనీకర్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్ స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. మండల పరిధి ఎదులాబాద్ పంచాయతీలో పనిచేసిన అప్పటి పంచాయతీ కార్యదర్శి డి.ఉష,బిల్ కలెక్టర్ గాలిపల్లి రజనీకర్‌రెడ్డి, అప్పటి గ్రామ సర్పంచ్ కాలేర్ సురేష్‌తో కలిసి 2021 నుంచి 2022 సంవత్సరాల్లో గ్రామ పరిధిలోని గృహ నిర్మాణ అనుమతులు, వివిధ పన్నుల రూపంలో వచ్చిన రూ.17.25లక్షల నిధులను ప్రజల నుంచి వసూలు చేసి వారికి నకిలీ రశీదులు ఇచ్చారు. వసూలు చేసిన మొత్తం గ్రామపంచాయతీ అకౌంట్‌లో జమ చేయకుండా కార్యదర్శి, బిల్‌కలెక్టర్,సర్పంచ్ సొంతానికి వాడుకున్నారు. పంచాయతీలో ఆర్థిక అవకతవకలు జరిగాయని అప్పటి వార్డు సభ్యులు,గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్‌డీ ఓ పద్మజారాణి విచారణ చేసి కార్యదర్శి డీ.ఉష, బిల్ కలెక్టర్ రజనీకర్ రెడ్డి, సర్పంచ్ కాలేరు సురేష్ ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్టు నివేదిక ఇచ్చారు. నివేదిక ఆధారంగా అప్పటి పంచాయతీ కార్యదర్శి మల్లారెడ్డి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి బిల్‌కలెక్టర్ రజనీకర్ రెడ్డిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మరో ఇద్దరిని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

మల్కాజిగిరి: యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్ కుమార్ కథనం ప్రకారం... జ్యోతీనగర్‌కు చెందిన సందీప్(35), ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు.

రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు

కీసర, మే 17: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డిలతో కలిసి శనివారం పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం సంచులను పరిశీలించా రు. నేరుగా రైతులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని సకాలంలో కాంటా వేసి రశీదు ఇచ్చి సకాలంలో బ్యాంక్ ఖాతాల్లో డబ్బు లను జమచేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కల్గిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొనుగోలు కేంద్రం సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

శామీర్‌పేట: మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగూడ సంపన్‌బోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి సందర్శించారు. ధాన్యం తూకం, టాబ్‌లో నమోదు, ధాన్యం తరలింపు, మిల్లులో అన్లోడింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మేడ్చల్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సునీల్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని మేడ్చల్, పూడూరు, డబిల్‌పూర్‌లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు.

బీఆర్ఎస్ నాయకుడి ఔదార్యం

ఘట్‌కేసర్, మే 17: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మాణానికి ముందుకొచ్చిన గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొట్టి శ్రీకాంత్ రెడ్డిని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అభినందించారు. అవుషాపూర్‌కు చెందిన ప్రయాణికులు బస్సు షెల్టర్ లేక ఎదుర్కొంటున్న అవస్థలు చూసి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టి శ్రీకాంత్ రెడ్డి సొంత డబ్బులతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణాన్ని మండల బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం మాజీ చైర్మన్ భిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, వీరేశం బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, మధు గౌడ్, పులేందర్ రెడ్డి, నాగరాజు చారి, నవీన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, భాను యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అవుషాపూర్‌లో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కొండల్ రెడ్డి

PUBLIC NOTICE

The General public is hereby informed that our client: Mrs. Jyothi Sandhyala, W/o. Sri S. Balraj, Aged : 50 years, Occ: House-wife, R/o. H.No.2-3-647/K/ 105, Prem Nagar, Amberpet, Hyd-500013, T.S. agreed to purchase the immovable property bearing Open Plot No. D/317 in Sy. Nos. 12, 13 & 1/4 of 19 to 21, admg. 320 Sq.yds., or 267.55 Sq.Mtrs., Situated at Parvathapur Village, Under Peerzadiguda Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgiri District, and bounded by NORTH: Plot No. D/316, SOUTH: Plot No. D/318, EAST: 30'-0" Wide Left Cross Road No. 13, WEST: Plot No. D/304. From its absolute owner and possessor Sri B. Janardhan, S/o. Sri. Pentaiah,